RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 129 పేజీలు: 08 గురువారం23అక్టోబర్2025



## బకాయిలను తక్షణమే చెల్లించాలి

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో విద్యా సంస్థలు తమకు ఇవ్వాల్సిన బకాయిలు అడిగితే ప్రభుత్వం విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తుందని కేంద్ర మంత్రి బండిసంజయ్కుమార్ఆరోపించారు.విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తులో చెలగాటమాడితే సహించేది లేదని, బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు



## నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ మహాయాత్ర

ప్రజా గొంతుక డెస్క్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్.గవాయ్ పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయనందుకు నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్లో 'దళితుల ఆత్మగౌరవ మహాయాత్ర' నిర్వహించనున్నట్టు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు.



## నీరజ్ చోప్రాకు లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి

ప్రజా గొంతుక డెస్క్ ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రాను గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాతో భారత ప్రభుత్వం సత్కరించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఓఏఎస్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆధ్వర్యంలో బుధవారం నాడు భారత ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాను నీరజ్ స్వీకరించారు.

# ఎన్టీఆర్ ఫొటోలు మార్ఫింగ్

ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. నందిపాటి మురళి ఆధ్వర్యంలోని జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం,బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారికి అధికారికంగాఫిర్యాదుసమర్పించింది.కొంతమంది ఆకతాయిలు జూనియర్ ఎన్టీఆర్ ఫోటోలను మార్ఫింగ్ చేసి, వాటిని సోషల్ మీడియా వేదికల్లో అసభ్యకరమైన రీతిలో పోస్ట్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్టులు ఎన్టీఆర్ వ్యక్తిగత గౌరవానికి, ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించే విధంగా ఉన్నాయని అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు.





## ఏఐతో జాబ్స్ అన్నీ పోతాయ్..



ప్రజా గొంతుక డెస్క్ టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ తాజాగా స్పందించారు. ఏఐ, రోబోట్స్ వల్ల ఉద్యోగాలన్నీ తొలగిపోవడం పక్కా అని అన్నారు. ఉద్యోగుల స్థానంలో ఏఐ, రోబోట్స్ వచ్చి చేరతాయని పేర్కొన్నారు. ఆ తరువాత మనుషులకు అసలైన స్వేచ్ఛ లభిస్తుందని కూడా చెప్పుకొచ్చారు. పని చేయడం అనేది ఐచ్ఛికంగా మారుతుందని తెలిపారు. కూరగాయలు సాగు చేయడం వంటివి హాబీలుగా చేపట్టొచ్చని అన్నారు.

# నాలుగు రోజులు భారీ వర్షాలు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో నాలుగు రోజులుపాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు నమోదవుతాయని పేర్కొన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.అల్పపీడనం ప్రభావం కారణంగా.. రేపు, ఎల్లుండి దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు వర్షాలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు





# ఇరుముడితో 18 మెట్లెక్కిన రాష్ట్రపతి

ప్రజా గొంతుక డెస్క్శబరిమలలో అయ్యప్పస్వామిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆమె అక్కడికి వెళ్లారు. పంబానుంచి సన్నిధానం వరకూ తన అత్యవసర వాహనంలో ప్రయాణించారు.అనంతరం ఆలయ పవిత్రత, ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం ఆమె అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఇరుముడితో 18 మెట్లెక్కి ఆలయ ఆచారాలు, తాంత్రిక నియమాలకునుగుణంగా స్వామి వారికి రాష్ట్రపతి ముర్ము పూజలు నిర్వహించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం23అక్టోబర్2025

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్.



ప్రజాగొంతుక (మెదక్ అక్టోబర్ 22 )మెదక్ మండల పరిధిలోని పేరుర్ గ్రామానికి చెందిన చింతకింది. అంజమ్మ మృతి చెందగా ఆమె అంతక్రియలు మంగళవారం గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వైకుంఠ దామంలో నిర్వహించారు. అనంతరం కులస్తులు అందరూ కలిసి మంజీరా నదిలో స్నానానికి వెళ్లగా చింతకింది శ్రీకృష్ణ కాలుజారి నీటిలో మునిగిపోయాడు,అతడిని కాపాడడానికి చింతకింది.బీరయ్య మంజీరా నదిలోకి దిగాడు. అతను కూడా నీటిలో మునిగి ఇద్దరు గల్లంతయ్యి మృతి చెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని మార్చరీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు.అనంతరం ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని తెలిపారు.రెండు కుటుంబాలకు రూ 5000/- చొప్పున రూ.10000/- ఆర్థిక సహాయం అందజేశారు. అంతక్రియలకు హాజరై స్నానాలు చేస్తుండగా ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు.వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఏం అంజ గౌడ్, నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, రాము, యాద గౌడ్, యాదగిరి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ మహాసభ జయప్రదం చేయండి

అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ సంఘం మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు....ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మధిర నియోజకవర్గ స్థాయి మహాసభ చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో అక్టోబర్ 26 ఆదివారం ఉదయం 10 గంటలకు జరగనున్నాయి. ఈ మహాసభలకు మధిర మండలం నుండి ఎంపిక చేయబడ్డ వ్యవసాయ కూలీ మేస్త్రీలు కార్మిక సంఘ నాయకులు హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభలో ప్రధానంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఉపాధి హామీ కూలి రేట్లు పెండింగ్ బిల్లులు, ప్రతి పేద మహిళలకు 2500 రూపాయలు నెలకు, కూలి బంధు పథకం సంవత్సరానికి 12000, కూలి బీమా 10 లక్షల రూపాయలు ఇలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయనున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్న నిధులు తగ్గిస్తున్నారని వాటిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు ప్రతి గ్రామం నుండి కూలి మేస్త్రీ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.స్థానిక బోడెపుడి భవన్లో జరిగిన సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నాయకులు బాజినేని వెంకట నరసయ్య మేదర రవి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైనత్రినిటీవిద్యార్థులు

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణంలో గల త్రినిటి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పి.నిశాంత్, కే.మనోజ్ కుమార్, కే.వైష్ణవి, జి. అక్షర ఈనెల 19వ తేదీన జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర నాలుగవ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ కే.వి.బి కృష్ణారావు గారు మరియు ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల 7,8,9 తేదీలలో మహారాష్ట్రలోని షిరిడి లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.అదేవిధంగా క్రీడాకారులను ఉద్దేశించి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి బంగారు పథకాన్ని తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాటర్ ఫిల్టర్ పునః ప్రారంభం

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్ల సింగారం గ్రామంలో బుధవారం రోజున దుర్గమ్మ గడ్డ కాలనీలో వాటర్ ఫిల్టర్ నిరుపయోగంగాగ్ ఉన్నందువలన ఆ వాటర్ ఫిల్టర్ ను బొటానిక్ కంపెనీ వారు మరమ్మతులు చేసి ఈరోజు ప్రారంభించారు కాలనీ ప్రజలకు ఫిల్టర్ వాటర్ ను అందుబాటులోనికి తెచ్చారు ఈ వాటర్ ను మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా కాలనీ ప్రజలకు ఉచితంగా ఫిల్టర్ వాటర్ అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు మాజీ కౌన్సిలర్ భక్తుల రాజ్యలక్ష్మి సామీ గౌడ్ మరియు మహిళలు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి మంజులరాణి మృతికి సంతాపం వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి

చౌటుప్పల్: ( ,ప్రజా గొంతుక న్యూస్) ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ వేత్త,మంత్రి సమీప బంధువు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి మంజులరాణి ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..బుధవారం ఎల్బీనగర్ లోని వారి నివాసంలో ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.లోటస్ ల్యాప్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా,ప్రభుత్వ లెక్చరర్ గా ఆమె సమాజ శ్రేయస్సు కోసం చేసిన సేవలు కొనియాడారు.ఆమె ఆకస్మిక మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న తన సమీప బంధువు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి,మనోధైర్యం చెప్పారు.కోమటిరెడ్డి మంజులరాణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## అకాల వర్షాలతో రైతంగానికి తీవ్ర నష్టం పంటలకు నష్టపరిహారం ప్రకటించాలి.

సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి...రైతులకునష్టపరిహారంఅందించాలి.....సిపిఎం ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పరిధిలోని వివిధ గ్రామాలలో పత్తి మిరప వరి పంటలను సీపీయం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పట్టణ మండల కార్యదర్శి పడకంటి మురళి మందా సైదులు,రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పాపినేని రామ నరసయ్య పుచ్చకాయల కిషోర్ అప్పన శ్రీను, సిరివెరి కృష్ణ, వివిధ పంటలను పరిశీలించి రైతులు పడే ఇబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఈ ఏడాది వ్యవసాయం ప్రారంభం నాటి నుంచి నిత్యం అకాల వర్షాలతో పంట ఎదుగుదల లేక చీడపీడలతో వాతావరణ పరిస్థితి సరిగ్గా లేక పంటలు రక్షించుకోవడానికి అధిక









పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందని పెట్టుబడి విపరీతంగా పెరిగి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి నిరాశతో ఆర్థిక భారంతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల దిగుబడి గణనీయంగా తగ్గిందని పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వెంటనే పంట నష్టపరిహారం ప్రకటించి ఎకరానికి 30 వేలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% రైతుల గురించి ఆలోచించే పరిస్థితులలో లేరని రైతులపై ఆర్థిక భారాల మోపుతూ దోసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఎటువంటి ఆంక్షలు లేకుండా పత్తి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు.మడిపల్లి గ్రామంలో ఓట్ల నాగేశ్వరరావు, అనే కౌలు రైతు 4 ఎకరాల బోడెపూడి వెంకటయ్య 2కరాలు వారిని 2 సార్లు వరి నాటు వేసిన గాని వర్షానికి కొట్టుకొని పోయి నేడు ఒక్క బస్తా కూడా అయ్యే పరిస్థితి లేదని ఆ రైతులకు మాత్రం ఒక్కొక్క ఎకరానికి సుమారు 40 వేల రూపాయల ఖర్చయిందని తెలిపారు. వెంటనే అధికారులు ఆ 20 ఎకరాల నుండి వచ్చే మురుగనీరు కాలవను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మధిర ప్రాంతం అకాల వర్షాలతో మరియు వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోయారు అలా నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 22: మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామంలో మన్నె వాడకు నీటి సమస్య ఉందని తెలుసుకున్న కన్నెగాడి ఆంజనేయులు తన సొంత నిధుల నుండి కొత్త మోటరు అందించడం జరిగింది. అది రిపేర్ రావడంతో మళ్లీ ఇప్పుడు నూతన మోటర్ నుంచి వచ్చి మన్నె వాడ ప్రజల నీటి సమస్యను తీర్చడం జరిగింది. గ్రామంలో నీటి సమస్యను తీర్చడానికి తన వంతుగా సాయి శక్తుల కృషి చేస్తున్న యువ నాయకుడు కడెం గారి ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో రత్నపూర్ గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కడే%శీ%గారి అంజనేయులు ను అభినందించడం జరిగింది.

## నీటి సమస్య పరిష్కారానికై కృషి చేసిన చింతల వెంకట్ రామ్ రెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 22 :మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడ్డాయి. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గత కొద్ది రోజుల క్రితం రెండు బోర్లు త్రవ్వించగా, సుమారు 17,000 వేల రూపాయల వ్యయంతో పైప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సదుపాయం మండల ఫ్యాక్స్ చైర్మన్ శ్రీ వెంకట్ రామ్ రెడ్డి గారి సహకారంతో అందుబాటులోకి వచ్చింది. గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ కార్యక్రమం నిర్వహించగా, చైర్మన్ గారికి గ్రామస్థులు మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దంతన్‌పల్లి గ్రామ ప్రజలు, ముఖ్య నాయకులు, సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 22 : మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బుడిగే మల్లేష్ కూతురు బుడిగే రోజా మూడు రెండు రోజుల క్రితం మరణించడం వారి కుటుంబానికి అక్షరాల 5,000 వేల రూపాయలు మరియు 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసిన మన ప్రియతమ నాయకు శివంపేట మండల ప్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సీవీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సూరేపల్లి సదర్ ఉత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్...

హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:22 బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికిన గ్రామ యువతకుల మతాలకి అతీతంగా భారీ సంఖ్య లో పాల్గొని నృత్యాలు చేసిన గ్రామ ప్రజలుగ్రామాలలో సదర్ ఉత్సవాలు అదురు, సూరేపల్లి గ్రామ ప్రజల ఐక్యత కోసం జానపాటి సైదులు యాదవ్ మరియు వారి మిత్ర బృందం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం యావత్తు తెలంగాణ సమాజానికి ఆదర్శవంతంనాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం సూరేపల్లి గ్రామంలో నిన్న మంగళవారం రాత్రి జానపాటి సైదులు యాదవ్ మరియు వారి మిత్ర బృందం నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని, సదర్ ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యత కోసం ఇలాంటి ఉత్సవాలు ఎంతో తోడ్పాటునాందిస్తాయి అని ఇంతంటి బృహత్తార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జానపాటి సైదులు యాదవ్ మరియు వారి మిత్ర బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ అనంతరం కమిటీ సభ్యులు అనిల్ కుమార్ ని శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జానపాటి సైదులు యాదవ్, శీలం కోటి యాదవ్,రావుల కోటయ్య యాదవ్,మన్నెంపల్లి నరసయ్య, రాయనబోయిన కోటి యాదవ్, రావుల ఆంజనేయులు,ఆర్మీ కోటయ్య యాదవ్,కనకయ్య, మనంపల్లి నరేష్, బొమ్మిశెట్టి కోటి, రావుల రాము యాదవ్, వెంకన్న గౌడ్, చింతలచెరువు వెంకన్న, ఎరుపుల వెంకన్న, మన్నెం కోటి, మోకారాల అనిల్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు







RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి..సీపీఎం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:22 రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని నిడమనూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షాలకు తడిసి ఇబ్బందులు పడుతున్న రైతులను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా వెళ్లి పరామర్శించారు. మండలంలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభం అయ్యాయని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు వెంటవెంటనే చేయాలని వారు కోరారు. పంటలు కోసి కళ్ళం ల్లో ఆరబెట్టుకున్న రైతాంగం అకాల వర్షాలతో తడిసి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని ధన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతుల నుండి వడ్ల వ్యాపారులు తేమ పేరు తోటి తక్కువ రేటుకు దోచుకుంటున్నారని, ఐకెపి సెంటర్లు ప్రారంభించకపోవడంతో వర్షాలకు భయపడి గత్యంతరం లేక తక్కువ రేటుకు అమ్ముకుంటున్నారని, పెట్టిన పెట్టుబడులు ఏళ్లక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు, వెంటనే ఐకెపి సెంటర్లు ప్రారంభించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, వెంపటి మహేష్, కోదండ చరణ్ రాజ్, కోమండ్ల ఆంజనేయులు,శ్యామల రాజేష్, వింజమూరు పుల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కట్ట మైసమ్మ తల్లికి పూజలు

చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్) బుధవారం రోజున చౌటుప్పల కట్ట మైసమ్మ దేవాలయంలో పూజ నిర్వహించి కట్ట నిర్మాణము మరమ్మత్తులు జరుగుతున్న దానిని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతరము విలేకరుల ప్రెస్ మీట్ లో చౌటుప్పల మండల పార్టీ అధ్యక్షులు, మునుగోడు టిడిపి ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ చౌటుప్పల ప్రాంతంలో నీటి సమస్య చాలా ఉన్నది గత కొద్ది రోజుల నుండి కురిసిన వర్షాల వల్ల మల్కాపురం తెప్పలచెరువు నుండి కైతాపురం లక్కారం గ్రామాలలో చెరువులు నిండి అలుగు ద్వారా చౌటుప్పల చెరువులోకి నీళ్లు వస్తున్నది గత పది సంవత్సరాల నుండి నీటి కొరత తో బాధపడుతున్న ప్రజల యొక్క కోరిక మేరకు భగవంతుడు కరుణించి వర్షాలు పడటం వల్ల కొంత సేద తీర్చిన వాళ్ళు అయినారు కానీ గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేరువు నిర్మాణంలో చరువ తీసుకొని కట్ట నిర్మాణములు పటిష్టంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే నిర్మాణ పనులకు అధిక మొత్తాన్ని కేటాయించి పటిష్టంగా చేయాలని చౌటుప్పల పట్టణ ప్రజలు కోరుచున్నారు కట్ట కు గ్రానైట్ రాళ్లతో సిమెంటుతో కట్టను పటిష్టంగా చేయాలని డిమాండ్ చేస్తున్నాము కట్టపైనుండి రెండు వాహనాలు వెళ్లే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను చౌటుప్పల చిన్న కొండూరు రోడ్డు ఇరుకుగా ఉండటం వలన వాహనాలు రాకపోకలకు అవంతరాయం జరుగుచున్నది కావున కట్ట పైనుండి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలను సౌకర్యార్థం కోసం పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాము. చౌటుప్పల హైవే రోడ్డుపై రోడ్డు నిర్మాణం చేయకుండా కొద్ది నెలల నుండి ఆపి నందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున స్థానిక శాసనసభ్యులు దీనిపై చొరవ తీసుకోవాలని చెరువు కట్ట నిర్మాణంలో కూడా చొరవ తీసుకొని పనిచేయించాలని కోరుచున్నాముకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్ మండల ఉపాధ్యక్షు లు మారగోని అశోక్ గౌడ్ చౌటుప్పల మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి నేలపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం నరసింహ మండల ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్ నాయకులు కొయ్యడ నరసింహ కొమ్మల సంజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.






# పేదలకు వైద్యం అందించడంలో అవకాషం కోల్పోవద్దు

షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ ప్రజా గొంతుక.షాద్ నగర్: వైద్యం కోసం పేదోడెవ్వరూ ఆపదలో పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ తెలిపారు. ఆయన వివరించారు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో నిరుపేదల ప్రాణాలు రక్షించబడుతున్నాయి.కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన శేరి నర్సమ్మ, ఇటీవల ప్రమాదంలో గాయపడ్డారు. ఆమె వైద్యం కోసం మంజూరైన 75,000 ఎల్ఓసీ ను భాస్కర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన అన్నారు, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించడానికి సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అదనంగా, పార్టీలకు అతీతంగా, కేవలం అర్హత ఆధారంగా మాత్రమే ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో దిద్దెల ముత్యాలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఖాజా పాషా, బద్కు మల్లయ్య, దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ బోడ మల్లేష్, కటిక మహేష్, సిల్వేర్ చంద్రయ్య, కొండారెడ్డిపల్లి నరసింహ, దిద్దెల సురేష్, బార్కాస్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గోండు బెబ్బులి జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం : మండలం ప్రజా గొంతుక న్యూస్ ,అక్టోబర్22 కేంద్రంలో మండల ఆదివాసి జేఏసీ కమిటీ నేతృత్వంలో అధ్యక్షులు కల్లూరి. నరసింహారావు ఆధ్వర్యంలో మండలంలోని ఆదివాసి నాయకులు యువత భారీగా పాల్గొని కొమురం భీమ్ జయంతిని ఒక ఉత్సవంలో జరుపుకోవడం జరిగింది కొమరం భీం విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలలు వేసి ఆదివాసి భవన్ వేదికగా సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ ప్రత్యేకమైన ఆదివాసి రాజ్యం కోసం, స్వపరిపాలన కోసం,ఆదివాసీ హక్కులకోసం అసఫ్ జహి రాజవాసంకు వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప ఆదివాసి నాయకుడు.భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నిలదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు... అని ప్రస్థావించారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి జెఏసి ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్ జేఏసీ నాయకులు చేప ముత్తయ్య కుంజరామారావు తంగేళ్ల భద్రయ్య, తాటి భద్రయ్య, పాయం సర్వేశ్వరరావు, కొరస దుర్గారావు, బోడిక వెంకటేశ్వర్లు బొర్రా శ్రీను, తాటి నాని బట్ట సత్యనారాయణ, బండ్ల తిరుమలయ్య, తెల్లం వీరభద్రం ఏనిక శివాజీ, పాయం భద్రయ్య, చింతా వెంకటేశ్వర్లు, కనితి మహేష్, బూర్కా అశోక్ కాటిబోయిన సమ్మయ్య, తదితరులు యువతీ యువకులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన సంపత్ మాధవరెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ జన్మదినం సందర్భంగా జీడిమెట్ల డివిజన్ ఎమ్మెల్యే నివాసం వద్ద కలిసి మంగళవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పూలబొకేను అందజేసిన తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉద్యమకారులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు సంపత్ మాధవరెడ్డి.అభిమానులు కొలహాలం మధ్య అంగరంగ వైభవంగా అత్యంతహాట్టహాసంగా బానాసంచాలు పేల్చి వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీ ఆర్ ఎస్ ముఖ్యనేతలు, మహిళలు, యువజన నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో చైర్మన్ మీడియా సమావేశం

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు త్వరలో ప్రారంభం ౹ రైతులు అధైర్య పడవద్దు ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో చైర్మన్ బండారు నరసింహారావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో సీసీఐ (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభమవుతుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా సిద్ధంగా ఉండాలని సూచించారు.రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈసారి పత్తి కొనుగోలు తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు అనుమతిస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరగడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ నరసింహారావు పేర్కొన్నారు.మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లో కలిపి 40,943 ఎకరాల్లో పత్తి సాగు, మొత్తం 21,830 మంది రైతులు ఉన్నారని తెలిపారు. రైతులు స్లాట్ బుక్ చేసుకొని పత్తిని మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. "బుక్ చేసి రెండు లేదా మూడు సార్లు రాకపోతే, ఆ మొబైల్ నంబర్‌ను బ్లాక్ చేస్తాం" అని చైర్మన్ హెచ్చరించారు.అలాగే ధాన్యం కొనుగోళ్లకు కూడా మూడూ మండలాల్లో 42 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ధాన్యం తడవకుండా టార్పిన్లు అందుబాటులో ఉంచినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పాలక మండలి సభ్యులు అయిలూరి సత్యనారాయణ రెడ్డి, కర్నాటి రామారావు అద్దకి రవికుమార్ తూములూరి రాజా బానోత్ రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం23అక్టోబర్2025

# డిఫెన్స్ అవర్ - ప్రేరణా సదస్సు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయంలో ఆర్మీ మేజర్ డాక్టర్. యంగలి.బ్రహ్మం ఆధ్వర్యంలో ఆర్మీ అవగాహన కార్యక్రమం జరిగింది.మన తెలంగాణలో మహబూబ్ నగర్ జిల్లా,మాధవపురం గ్రామంలో వ్యవసాయ కుటుంబం లో జన్మించిన ఈయన మెరిట్ లో హైదరాబాద్ మెడికల్ కాలేజీలో తన ఎంబిబిఎస్ ను పూర్తి చేసి ఆ తర్వాత 2016 లో ఆర్మీ కి ఎంపికయ్యారు.గురుదేవ్ విద్యాలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలోనే అత్యంత శీతల ప్రదేశమైన సియాచిన్ గ్లేసియర్ లో –63 డిగ్రీ ల టెంపరేచర్ లో పనిచేసిన తన అనుభవాలను,ఆపరేషన్ ఉరి సమయంలో తమ సేవల గురించి మరియు ఆగ్రా లో తన శిక్షణ ఇచ్చిన విధానాలనువిద్యార్థులతోపంచుకున్నారు.ఎస్ ఎఫ్ టి ఎస్ స్కూల్ కు జాయింట్ డైరెక్టర్ గానూ, ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.ఓ) సభ్యుడిగా ఆఫ్రికన్ దేశమైన అభయ్ లో తాము పనిచేసిన సేవాకార్యక్రమాల గురించి తెలియ జేసారు.ఎం.బి.బి.ఎస్ చదివి ఆర్మీ ని ఎందుకు ఎంచుకున్నారు అని విద్యార్థులు అడిగిన ప్రశ్నకు ఆయన చిన్ననాటి నుండి అడుగడుగునా ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణ తనపై చాలా ఉందని ,దేశం కోసం పనిచేయాలన్న సకల్పమే తనను నడిపించినదనితెలియజేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన మాట వినాలని,అంతేగాక మనకంటూ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆ లక్ష్యానికే కట్టుబడి కష్టపడితే అనుకున్నది సాధించగలమని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి.ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా తమ విలువైన సమయాన్ని కేటాయించి వచ్చినందుకు మేజర్ డాక్టర్ బ్రహ్మం కి, ఆయన ఇక్కడకు రావడానికి కారణభూతులైన పి.ఇ.టి సుధాకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రేరణ సదస్సులు మరెన్నో జరగాలని ఆకాంక్షించారు. అలాగే గౌరవనీయులు మన ఎం.ఇ.ఓ పరిటాల వెంకట రమణ మాట్లాడుతూ బ్రహ్మం జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శం కావాలని, ఏ రంగాన్ని ఎంచుకున్నా అందుకు కట్టుబడి ఉండాలన్న బ్రహ్మం మాటలే స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం. వి సుబ్రహ్మణ్యం,జి. శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# - సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్కం



- జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి హృదయ రాజు ముఖ్య అతిథులు - జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22( ప్రజా గొంతుక) కళాశాల విద్య లక్ష్యాలను నిర్ధేస్తుంది: ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి హృదయ రాజు స్థానిక మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యా ర్థులకు వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేశా రు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రిన్సిపాల్ కృష్ణ సార్ వహించగా ముఖ్య అతిథు లుగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయ రాజు రావడం జరిగిం ది.ప్రత్యేక ఆహ్వానితులుగా గద్వాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న సార్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఏఓ. హరిలాల్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రత్యకమైనది కావున లక్ష్యాలను నిర్ధేశించు కొని ప్రాణిలకా తో చదవాలని సూచించారు.సెకండ్ ఇయర్ స్టూడెం ట్స్,ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కు కళాశా లలో స్నేహపూర్వకంగా ఉంటూ అన్ని విధాల సహకరిస్తూ మార్గదర్శకంగా ఉండాలన్నారు,కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ సార్ మాట్లాడుతూ కళాశాల ఈ ఇయర్ నిర్ధేసుంచుకున్న లక్ష్యాలను తెలియచేసి విద్యార్థులు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చి క్రమచిక్షణ తో ఈ కళాశాల అనుభవ అధ్యాపకుల సహకారం తో మంచి పలితాలు సాధించాలన్నారు.ఈ సందర్భంగా గతంలో ఈ కళాశాలలో పనిచేసిన అధ్యాపక బృందాన్ని ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఆట పాటలతో ఆనం దించారు.ఈ కార్యక్రమం లో అధ్యాప కులు నర్సింహులు,రామాంజనేయులు గౌడ్,గోవర్ధన్శెట్టి,భాగ్యలక్ష్మి,మాధురి,రాఘవేంద్ర,శ్రీకాంత్,సుధాకర్,నీలవేణి,రంగస్వామి,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారులను

## సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం తాహసిల్దార్ కార్యాలయం నందు చర్ల మండలంలోని 14 మంది గ్రామ పాలన అధికారులను (జిపిఓ) సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య కవచం లాగా ఉండి పరిపాలన చేస్తున్న గ్రామ పాలన అధికారులను పనిని గుర్తించి వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్, వీఆర్వోలు, ఎంపీడీవోలు, మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత సమాజం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

పీహెచ్ సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ వరికూటి సుబ్బారావు ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా క్షయనివారణ ప్రోగ్రాం అధికారి కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలతో క్షయనివారణలో ఉత్తమ వైద్యుడుగా గుర్తింపు పొందిన డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆకస్మికంగా పీహెచ్ సీ ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు వివరాలు, ఫేస్ అటెండెన్స్ గురించి రికార్డ్స్ పరిశీలించి పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం టీబీ కేసులు నమోదు తెమడ సేకరణ శాంపిల్, టీబీ ముక్త్ భారత్ పని టార్గెట్ ను సిబ్బందినీ అడిగి తెలుసుకొని టీబీ రహిత సమాజం కోసం ప్రతి పారా మెడికల్ సిబ్బంది సహృదయం తో పని చెయ్యాలి అనిప్రజలకు టీబీ గురించి అవగాహన పరిచి, మందులు సకాల%శీ%లో పేషెంట్ వేసుకోనే విధంగా డాట్ ప్రొవైడర్ సహకరించాలి అని తెలిపారు. అనంతరం టీబీ చిత్ర పటాల అవగాహన నిమిత్తం డాక్టర్ సుబ్బారావు, పారా మెడికల్ సిబ్బంది చేతులు మీదుగా ఆవిష్కరణ చేసి గ్రామాల్లో ప్రజలను టీబీ పై అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలి అని తెలిపారు.అదే విధంగా దీర్ఘ కాలఒ అనారోగ్యంతో బాధ పడుతు విలువైన ఉచిత మందులు వాడుతున్న కొంతమంది పేషెంట్ కార్డులు తనిఖీచేసి ఆరోగ్య సూత్రాలు బోధించినారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్, డాక్టర్ చెరుకూరి దివ్య శృతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు టీబీ యూనిట్ మధిర ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీఫ్ టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.








# ఎమ్మెల్యే చేతులమీదుగా గ్రామపంచాయతీభవనం ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్./22. మండలం లోని గ్రామపంచాయతీ భవనం బుధవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ప్రారంభం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ. 20 లక్షల రూపాయల వ్యయం తో భవనం నిర్మించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందని, ఎన్ని అడ్డంకులు ఉన్నా ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో వెనకడుగు వేసేది లేదని ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతామని చెప్పారు. రేషన్ కార్డు లేని అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మణిధర్, మండల పరిషత్ అధికారి రవీంద్రప్రసాద్, ఎంఈఓ.వీరస్వామి, గ్రామాల ఎం పి ఓ ముత్యాలరావు, పంచాయతీరాజ్ డేయి వెంకటేశ్వరరావు, ఏ .ఈ చక్రధరాచారి, ఎలక్రికల్ సబ్ ఇంజనీర్ మణిదీప్, హౌసింగ్ ఏ. ఈ .ఉదయ్ కుమార్, పలు గ్రామపంచాయతీల సెక్రటరీలు, పార్టీ నాయకులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, బట్టా సత్యనారాయణ , బూరెడ్డి వెంకటరెడ్డి, ఎండి షర్ఫుద్దిన్, ఎస్.కె. ఖదీర్, కుంజా రామారావు, తూము వీరరాఘవులు, చుంచు ఏకాంబరం , తెల్లం వీరభద్రం, ఆవుల రవి, ఎనిక రవి, సోడే వెంకటేశ్వర్లు, గాదె ప్రతాపరెడ్డి , ఆరావులపల్లి నరసింహారావు, వల్లేపోగు బాబు, హర్ష నాయక్, వేముల విజయ్, గుర్రం తిరుపతి రావు, తాటి శ్రీను, షారుక్ పాషా తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు బోరు మంజూరు మంత్రి అడ్లూరి కి కృతజ్ఞతలు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ధట్నూరు గ్రామంలోని పాఠశాల లో త్రాగునీటి సమస్య కొరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరగా వెంటనే స్పందించి ధట్నూరు గ్రామంలో నీ ఎంపీ యు పి ఎస్ పాఠశాలలో



విద్యార్థులకు త్రాగునీరు బోర్ మోటర్ శాంక్షన్ చేయించడం జరిగింది దీనికి సహకరించిన మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మరియు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మురళీధర్ రావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు దండిగా రవీందర్ బెక్కం గంగారం బూర్ల నరేష్ బూర్ల సురేందర్ బెక్కం రవి బసవరాజుల సత్తయ్య కొల్లూరి శంకర్ మంత్రి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది

# యాదవుల సాంస్కృతిక ప్రతీక సదర్.. సలా నర్సింహా యాదవ్






మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున దేవాలయం వద్ద దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సదరన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిన చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి పి సి సి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులతో కలిసి ఉత్సాహంగా డాన్స్ లో పాల్గొన్నారు. వారి తోపాటు రాజీవ్ నగర్ గౌతమ్ నగర్ పేస్టు 2 కాలనీల అధ్యక్షులు సల్ల నరసింహ యాదవ్ అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం చల్ల నరసింహ యాదవ్ కూడా మాట్లాడుతూ యాదవుల ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే సదరన్ పండుగకు బోడుప్పల్ నలుమూలల నుంచి విచ్చేసిన యాదవ సోదరులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అలాగే యాదవ సభ్యులందరూ మీరు అనుకున్న రంగంలో ఉన్నత ఉండాలని రాజకీయంగా మరింత ఉన్నత స్థానాల్లో ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు. వివిధ కాలనీల యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా గోండు బెబ్బులి జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/ 22 మండల కేంద్రంలో మండల ఆదివాసి జేఏసీ కమిటీ నేతృత్వంలో అధ్యక్షులు కల్లూరి. నరసింహారావు ఆధ్వర్యంలో మండలంలోని ఆదివాసి నాయకులు యువత భారీగా పాల్గొని కొమురం భీమ్ జయంతిని ఒక ఉత్సవంలో జరుపుకోవడం జరిగింది కొమరం భీం విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలలు వేసి ఆదివాసి భవన్ వేదికగా సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూప్రత్యేకమైన ఆదివాసి రాజ్యం కోసం, స్వపరిపాలన కోసం,ఆదివాసీ హక్కులకోసం అసఫ్ జహి రాజవాసంకు వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప ఆదివాసి నాయకుడు.భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయూడు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నిలదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు... అని ప్రస్థావించారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి జెఏసి ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్ జేఏసీ నాయకులు చేప ముత్తయ్య కుంజరామారావు తంగేళ్ల భద్రయ్య, తాటి భద్రయ్య, పాయం సర్వేశ్వరరావు, కొరస దుర్గారావు, బోడిక వెంకటేశ్వర్లు బొర్రా శ్రీను, తాటి నాని బట్ట సత్యనారాయణ, బండ్ల తిరుమలయ్య, తెల్లం వీరభద్రం ఏనిక శివాజీ, పాయం భద్రయ్య, చింతా వెంకటేశ్వర్లు, కనితి మహేష్, బూర్కా అశోక్ కాటిబోయిన సమ్మయ్య, తదితరులు యువతీ యువకులు పాల్గొన్నారు.




# కూర పెద్ద యాదగిరి మృతి బాధాకరం

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులుమామిడి వెంకట్ రెడ్డివలిగొండ అక్టోబర్ 22 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో నవ తెలంగాణ రిపోర్టర్.గా పనిచేస్తున్న కూర శ్రీనివాస్ తండ్రి కూర పెద్ద యాదగిరి మంగళవారం మృతి చెందడం జరిగింది మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డిపార్థివ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు






## పలుకుటుంబాలను పరామర్శించిన రేగా.... న్యూస్ అక్టోబర్/22

మొండికుంట గ్రామ పంచాయతీ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివారపు డాక్టర్ బాబు నివాసంలో తేనేటి విందుకు హాజరై..అనంతరం.మొండికుంట మాజీ ఉప సర్పంచ్ మేడవరపు సుదీర్ మాతృ మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది.కాసారభాద రాములు సతీమణి వారి కుటుంబ సభ్యులను మనం ధైర్యం చెప్పడం జరిగింది.పార్టీ నాయకులు ఆడిదల సురేందర్ రెడ్డి ఇటీవల ఆపరేషన్ చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారని విషయాన్ని తెలుసుకొని వారి నివాసం నాకు వెళ్లి వారిని పరామర్శించి,యోగ చేయమని అడిగి తెలుసుకొని నాయకులు రేసు బిక్షం రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్యం పరిస్థితి లకు అడిగి తెలుసుకున్న...భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు %ఒ% పినపాక మాజీ శాసనసభ్యులు గౌరవనీయులు .రేగా కాంతారావు ఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ జడ్పిటిసిలు సుదిరెడ్డి సులక్షణ,పోశం నరహింహారావు,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మొండికుంట మాజీ సర్పంచ్ %ఒ% మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మొండికుంట గ్రామ శాఖ బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు పాటి మన్మధ రెడ్డి,పినపాక మండల పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,సుదిరెడ్డి గోపి రెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,బూర్గంపాడు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపేనా శ్రీను,నాయకులు కోర్స దుర్గ రావు,మిట్టకంటి సురేందర్ రెడ్డి,బొర్రా శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్లా రాజేష్,చాపా మూత్తయ్య,తాటి అధ్యక్షులు గజ్జి లోహిత్ యాదవ్,తాటి భద్రి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏఐసీ ఎస్సీ విభాగం నేషనల్ కోర్డినేటర్ నియమితులైన నాగరిగారి సన్మానించిన దయాకర్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక కాంగ్రెస్ పార్టీ నాగారి గారి ప్రీతం సేవలు గుర్తించి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నేషనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన నాగరిగారి ప్రీతంకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల దయాకర్ స్నేహపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. రానున్న రోజుల్లో గొప్ప గొప్ప పదవుల్లో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల దయాకర్ తో పాటు సీనియర్ నాయకులు మేకల రమేష్ కూడా అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



## అద్దంకి రవికుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏఎంసి డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు మల్లు నందిని విక్రమార్క ప్రధాన అనుచరుడు అద్దంకి రవికుమార్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కేక్ కట్ చేసి అద్దంకి రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధిర మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ చేకూరి నాగార్జున సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను పట్టణ ఐఎన్టియూసీ అధ్యక్షుడు షేక్ బాజీ షేక్ జహంగీర్, గౌసుద్దీన్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్ మధిర మండల పట్టణ వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు - కప్పాటి పాండురంగా రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.....మొక్కజొన్న రైతులు దళారుల బారిన పడుతున్నారు. మొక్కజొన్నకు మంచి గిరాకీ ఉండడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 80వేల ఎకరాల్లో రైతులు సాగు చేసారు.మొక్కజొన్న పశువులు, కోళ్ల దాణాకు ఎక్కువగా వినియోగించడంతో ఎక్కవ డిమాండ్ ఉండడం వల్ల జిల్లా వ్యాప్తంగా మెట్టు, వర్షాధారంగా సాగు చేస్తున్న పల్లం భూములలో మొక్కజొన్నను రైతులు సాగు చేస్తున్నారు. వారం రోజుల క్రితం నుంచి కోత దశకు రావడంతో రైతులు మొక్కజొన్న కోసేసి నూర్పిడి చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. వర్షాలు కురవడంతో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో రైతులు కల్లంలోనే పంటను వ్యాపారాలు, రైతులకు అమ్మేస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న దళారులు, వ్యాపారాలు తక్కువ ధరకు కొనుగోలు చేసి నిలువునా రైతులను దోపిడీ చేస్తున్నారు. మొక్కజొన్నకు ప్రభుత్వం గిట్టు బాటు ధర రూ. 2,300 ప్రకటించింది. అయినప్పటికీ కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కెంద్రాలు ఏరాటు చేయకపోవడం తో దళారులు, వ్యాపారులు క్వింటాలు మొక్కజొన్న రూ. 1900 నుంచి రూ. 2వేలు వరకు కొనుగోలు చేసి డబ్బులకు వాయిదాలు వేస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా రావడం లేదని. నిల్వ చేసేందుకు అవకాశం లేకపోవడం వల్లకూడా దళారులకు అమ్మేస్తున్నారు అన్నారు. రైతుభరోసా, రుణమాఫీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు సమయానికి విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేకపోయింది.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయలేకపోతోంది.. రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల వ్యథలు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు.ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2,400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేసారు కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు.రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్




## వచ్చే నెలలో రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 22 వచ్చేనెల నవంబర్ లో రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 75 సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ మండల విద్యాధికారి పిపి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన వేలాదిమంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు నవంబర్ నెలలో పాఠశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వజ్రోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు పాఠశాల ఆవరణలో పూర్తిస్థాయిలో పచ్చదనం పెంపొందించాలని జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆధునికరించాలని సూచించారు ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు

## షైన్ హై స్కూల్ లో ఘనంగా ఎల్లోడేసెలెబ్రేషన్స్





ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో ఎల్లో డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి.పిల్లలు అందరు పసుపు రంగు వస్త్రధారణలో వచ్చారు. చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అన్వార్ పాషా మాట్లాడుతూ పసుపు శుభానికి ఆశావాదానికి వినోదానికి చిహ్నం అని అన్నారు. పిల్లలను ప్రోత్సహించి పసుపు రంగు దుస్తులలో పంపినందుకు తల్లిదండ్రులకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండెంట్ అన్వార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ ఎ. శ్వేత అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ చర్యలు తీసుకోవాలి



టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:) రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరలించే బస్సులను సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్నాయని, ఇది విద్యార్థుల ప్రాణాలకు ముప్పు అని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ తనిఖీలు నిర్వహించి, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే స్కూల్ మేనేజ్‌మెంట్‌లను కఠినంగా శిక్షించాలని కోరారు.అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే బస్సుల స్థితిగతులు తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు."విద్యార్థుల భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎటువంటి రాజీ ఉండరాదు" అని మీసాల లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

## ప్రజల సౌలభ్యానికే చెక్ పోస్టుల రద్దు: బీపీ నాయక్




ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ : రవాణా రంగంలో సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఆర్థిక వృద్ధికి మరియు ప్రజల సౌలభ్యానికి గుర్తించితెలంగాణ ప్రభుత్వం చెక్ పోస్టులు రద్దు చేసింది. బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు నమ్మొద్దని అంటూ ప్రస్తుత పరిస్థితుల్లో చెక్ పోస్టుల రద్దు చేయడంవల్ల కలిగే ప్రయోజనాలను రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ వివరించారు.చెక్ పోస్టుల వద్ద అవినీతి సంఘటనలు తగ్గుతాయని దీనివల్ల రవాణా శాఖలో పారదర్శకత పెరుగుతుంది.వాహనాలు చెక్ పోస్టుల వద్ద ఆగకుండా ప్రయాణించడం వల్ల సమయం ఆదా అవుతుంది మరియు రవాణా ఖర్చులు తగ్గుతాయి.చెక్ పోస్టుల రద్దుతో ట్రాఫిక్ ఆలస్యాలు తగ్గి రహదారులపై సరకులు మరియు ప్రయాణీకుల రవాణా సులభతరం అవుతుంది.సరకుల రవాణా వేగవంతం కావడం వల్ల వ్యాపారాలకు లాభదాయకంగా ఉంటుంది, ముఖ్యంగా లాజిస్టిక్స్ మరియు ఈ-కామర్స్ రంగాలకు.ఏ ఎన్ పి ఆర్ కెమెరాలు(ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రీడర్), ఆన్‌లైన్ పర్మిట్ వ్యవస్థలు వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా తనిఖీలు సమర్థవంతంగా జరుగుతాయి, ఇది మానవ జోక్యాన్ని తగ్గిస్తుందని ?జి ఎస్ టి అమలు తర్వాత సరిహద్దు చెక్ పోస్టుల అవసరం తగ్గడం వల్ల రాష్ట్రాల మధ్య సరకుల రవాణా సులభమవుతుంది.వాహనాలు ఆగి నిలిచే సమయం తగ్గడం వల్ల ఇంధన వినియోగం మరియు కాలుష్యం కొంత మేర తగ్గుతాయి. ?చెక్ పోస్టుల నిర్వహణ ఖర్చులు (సిబ్బంది, సౌకర్యాలు) ఆదా అవుతాయి దీనిని ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించవచ్చు.ఈ చర్యలు దోహదపడతాయి అని బీపీ నాయక్ అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం23అక్టోబర్2025

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నందు నూతనంగా ఆపరేషన్లు చేయడం మొదలైన సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా వైద్యులు రోగులను వివరాలు అడిగి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఒక డాక్టర్ గా మొదలైన నా ప్రస్థానం ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచి చర్ల మండల కేంద్రంలో గిరిజనులకు గిరిజనేతరులకు ఆపరేషన్ల కొరకు భద్రాచలం వరకు రావాల్సి వచ్చేది.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్ల పీహెచ్సీ కి నిధులు కేటాయించి పరికరాలను,వైద్యులను సిబ్బందిని ఏర్పాటు చేసి ఆపరేషన్ మొదలు పెట్టడం జరిగింది. స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఆపరేషన్ లో పాల్గొన్నారు.అనంతరం చర్ల పి హెచ్ సి లో డెంటల్ వైద్య సేవలను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు.డెంటల్ సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# ధర్నాను విజయవంతం చేయండి. జగన్ మహారాజు..




ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు ఈనెల 24న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీ ల 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేపట్టిన ధర్నా ను విజయవంతం చేయాలనీ బీసీ యస్సి ఎస్టీ జేఏసీ సాగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మామిడి జగన్ మహారాజ్ పిలుపు నిచ్చారు బుధవారం హాలియా లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు నియోజకవర్గం లో ని అన్ని మండలాల నుండి స్వచందంగా పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు

# గాయపడ్డ వ్యక్తి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక

## సహాయం అందించిన కేజిఆర్ ఆనం కృష్ణ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 22 బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తికి చెందిన శంకర్ వయస్సు 19 ,15 రోజుల క్రితం దుర్గా భవాని మాల ధరించి తులజా భవాని అమ్మవారి దర్శనానికి వెళ్తూ ప్రమాదానికి గురై ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు శంకర్ తండ్రి రమేష్ రోజువారీ కూలీ దినసరి కూలీ పని చేసుకునే స్థితి వారిది పూట గడవడం కష్టమైన పరిస్థితి ఈ విషయం తెలుసుకున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొల్లారం కేజేఆర్ ఆనం కృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు గాయపడిన శంకర్‌ను బాధలో ఉన్న ఆ తల్లిదండ్రులను ఓదార్చి తనవంతు సహాయంగా రూ 10,000పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు జాగ్రత్తగా ఉండండి మీకు ఏ కష్టం వచ్చినా ఒక కొడుకుగా మీ ఎల్లవేళలా అండగా ఉంటాను అని వారికి మాట ఇవ్వడం జరిగింది

# సిమెంటు దిమ్మలు తగిలి తీవ్ర గాయాలు



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) పి సంజు 4 వ తరగతి విద్యార్థి చౌటుప్పల్ మండలం ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల నుండి ఆటోలో ఇంటికి వెళ్తుండగా పంతంగి టోల్ ప్లాజా దగ్గర ఉన్న సిమెంట్ దిమ్మలకు కాలు తగిలి తీవ్ర గాయాలు మరియు కుడికాలు రెండు చోట్ల విరగడం జరిగిందని 108 సిబ్బంది తెలియజేశారు.సంజును మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ కు 108 అంబులెన్స్ లో తరలించడం జరిగిందని తెలిపారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు.

మర్రిగూడమండల వ్యవసాయ అధికారి సహస్: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని , సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరను పొందాలని మండల వ్యవసాయ అధికారి సహస్ అన్నారు. బుధవారం మండలంలోని కొట్టాల గ్రామంలో కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించి న సందర్భంగా ఆయన మాట్లాడారు. పత్తి అమ్మేందుకు రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని అందులోని స్లాట్ బుకింగ్ చేసుకొని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. మండలంలోని రెండు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకటి లక్ష్మీనరసింహ అగ్రో ఇండస్ట్రీస్ ఎర్రగండ్లపల్లి, రెండవది హరిహర అగ్ర ఇండస్ట్రీస్ సరంపేట అని తెలిపారు. యాప్ కి సంబంధించిన ఏమైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.




# హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమురం భీమ్

– బీవీపీ కొమరంభీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు చౌటుప్పల్, ( ప్రజా గొంతుక న్యూస్ ) అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు కొమురం భీమని భారత్ వికాస్ పరిషత్ కొమురం భీం శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు పేర్కొన్నారు. బుధవారం ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి యువరాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ.జెల్ జంగల్ జమీన్ అంటూ నినదించి ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నేటి తరానికి ఆయన స్ఫూర్తని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీవీపీ శాఖ అధ్యక్షుడు చికూరు వెంకటేశం గౌడ్, రాచమల్ల వెంకన్న, సిలివేరు సాయి కృష్ణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పదవ తరగతి విద్యార్థులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:22:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఏలూరి రామకృష్ణ ఇటీవలే మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న తన తోటి పదవ తరగతి చదువుకున్న 2003-2004 బ్యాచ్ బాల్యమిత్రులు బుధవారం నాడు మృతుడు రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 22.500 (ఇరవై రెండు వేల ఐదు వందల) రూపాయలను మరియు 25 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేసి, మానవత్వాన్ని చాటుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆతని స్నేహితులు మాట్లాడుతూ, ఈ వయసులో వారు తమ మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. మద్దూర్ లో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి అందరితో కలిసి మెలిసి ఉండేవాడని వారు గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు పాల్గొన్నారు.



# ఘనంగా కొమురం భీమ్ 124 వ జయంతి

గండీడ్ అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో కొమురం భీమ్ 1901 సంవత్సరం అక్టోబర్ 22 తారీకు రోజు ఆదిలాబాద్ జిల్లాలోని సంకేపల్లి గ్రామంలో గిరిజన గోండు జాతికి చెందిన చిన్ను సోంబాయి దంపతులకు జన్మించాడు 15 ఏళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కొమరం భీం కుటుంబం కరిమేర ప్రాంతంలోని సర్దపూర్ ప్రాంతానికి వలస వెళ్లింది. నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని అన్ని రకాల నిజాం ప్రభుత్వం అధికారాలను తోషిపుచ్చాడు పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించాడు మనదేశంలో ఆదివాసుల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చారిత్రాత్మకమైనవి ఆదివాసి ఆత్మగౌరవ పత్రిక కొమురం భీమ్, స్వయం పాలన ఆస్తిత్వ ఉద్యమాలకు వేగుచుక్క ఆయన గౌరవార్త తెలంగాణలో ఒక జిల్లాకు కొమరం భీమ్ ఆశిఫాబాద్ జిల్లాగా నామకరణం చేశారు చివరిగా 1940 అక్టోబర్ 27న చనిపోయాడు. ఈ కార్యక్రమంలో. ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, కొండారెడ్డి, చిట్లపల్లి నాగేష్, చంద్రయ్య, మెకానిక్ వెంకటేష్, ఆడివయ్య, పెద్ద నర్సయ్య, నరేందర్, చిన్న చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.



# అగస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ

–జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా గొంతుక)ఆకస్మిక తనిఖీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాల హాస్టల్లో చేసిన జిల్లా న్యాయసేవాధికార సంస్థజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని వీరాపురం గ్రామంలోని తెలంగాణ వెల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల మరియు ఇటిక్యాల మండలం ఎర్రవల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశా లను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల మరియు కళాశాలలోని సమస్యలను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ మాట్లాడుతూ.. వారికి అందుతున్న సౌకర్యాలు, వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాల చట్టాల గురించి లైంగిక వేధింపులు, పోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మెనూ ప్రకారం భోజన పథకం ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల సదుపాయాలను పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయధికార సంస్థ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్ బి. శ్రీనివాసులు, లక్ష్మణస్వామిలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులపై పాలకుల నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలా ముప్పు!

టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ గట్టి చర్యలు డిమాండ్ శంషాబాద్, అక్టోబర్ 22(ప్రజా గొంతుక రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరలించే బస్సులను సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్నాయి, ఇది విద్యార్థుల ప్రాణాలకు ముప్పు అని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.అయన తెలిపారు, రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారులు తక్షణమే ప్రైవేట్ స్కూల్ బస్సులపై తనిఖీలు నిర్వహించి, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు చేపట్టాలి. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం



అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే స్కూల్ మేనేజ్‌మెంట్‌లను గట్టి చర్యలతో శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే బస్సుల స్థితిగతిని పరిశీలించి, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని మీసాల లక్ష్మీనివాస్ సూచించారు.విద్యార్థుల భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎటువంటి రాజీ ఉండరాదు,అని ఆయన స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
PRAJA GONTHUKA NEWS

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

విన్నూత రీతిలో వెలబడకు విశేష
ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక
(RNI:TGTEL/25/A1032)
తెలుగు దినపత్రిక మరియు
ప్రజా గొంతుక ఛానల్ కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో
జిల్లాల వారీగా
స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల
వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా
విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440



# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

సిపిఐ ఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ఖరీఫ్ సీజన్లో పండిన పత్తి ,వరి పంటలను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఐ ఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. బుధవారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐఎం మండల పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ వినతి పత్రము అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలలో జాప్యం వలన మండలంలోని ఆయా గ్రామాలలో దళారుల దందా జోరుగా కొనసాగుతుందని, అమాయకమైన రైతులను మభ్యపెట్టి క్వింటా పత్తి ప్రభుత్వ మద్దతు ధర 8100 ఉండగా.. దళారులు 5000-6000 లకు కొనుగోలు చేస్తున్నారని, కొలతల్లో కూడా తేడాలు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే ఆలస్యం చేయకుండా మండలంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పత్తి, వరి పంటలను కొనుగోలు చేసిన వెంటనే ఆలస్యం చేయకుండా రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని, సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా 500 రూపాయల బోనస్ చెల్లించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సల్వాజు రామలింగాచారి, ఏరుకొండ రాఘవేంద్ర, ఐతపాక యాదయ్య, మేతరి నరసింహ, ఇరగ దిండ్లరాజు, అయిత పాక్ లచ్చయ్య, అయితపాక జంగయ్య, షేగోజు ఈశ్వర చారి, నూకల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ కోఆర్డినేటర్గా..నాగరిగారి

సత్కరించిన రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:)ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నేషనల్ కోఆర్డినేటర్గా నియమితులైన నాగరిగారి ప్రియతమన్నకి ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ,ఆయనను గృహంలోనే శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా.ఈ సందర్భంగా పార్టీ నాయకులు వడ్డేమోని దర్శన్,సోలిపేట అనంతరెడ్డి,కాడిగళ్ళ శేఖర్,కట్టెల శేఖర్,గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ప్రియతమన్న నియామకం పార్టీకి గౌరవప్రదమైన ఘనతగా పేర్కొన్నారు నాయకులు.







# పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్...

ప్రజాగొంతుక (పాపన్నపేట, అక్టోబర్ 22) మండల కేంద్రమైన పాపన్నపేట పోలీస్స్టేషన్లో పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ మేరకు ఓపెన్ హౌస్ లో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించారు, రిసెప్షన్ సెంటర్, ఎస్సై గది, రైటర్ గది, లాకప్, తో పాటు పోలీసులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి చెప్పారు, అలాగే వైర్లెస్ సెట్ ఏ విధంగా వాడుతారు తదితర విషయాలను వివరించడమే కాకుండా విద్యార్థులతో వైర్లెస్ సెట్ లో సంబంధిత అధికారులతో మాట్లాడించారు, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై వివరించి చెప్పారు, పాపన్నపేట పోలీస్ స్టేషన్ లోనే స్మారక స్థూపం ఎందుకు ఏర్పాటు చేశారని విద్యార్థులు అడగగా గతంలో పోలీస్ స్టేషన్ ను నక్సలైట్లు పేల్చివేసి ఐదుగురు ప్రాణాలను బలిగొన్నందున స్మారక స్థూపంగా దీన్ని నిర్మించినట్లు వివరించారు, ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తో పాటు పోలీసు సిబ్బంది పాపన్నపేట ఉపాధ్యాయులు అంజా గౌడ్, రమేష్, విశ్వనాథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు చంటి బాబుకు..

– దివ్యాంగుల సోదరీ సోదరా మణులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22( ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు చంటి బాబుకు జన్మదిన సందర్భంగా దివ్యాంగుల సోదరీ సోదరా మణులు అందరూ ఆయనకు శాలువతో సన్మానించి అలాగే కేక్ కట్ చేసి తినిపిం చారు.మరియు ఆయన ఆరోగ్య ఐశ్వ ర్యాలతో ఉండాలని ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనసారా కోరారు. అలాగే అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సోదరా సోదరీమణులు అందరు పాల్గొన్నారు.



# పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి చేతుల మీదుగా వైద్యాధికారులకు నియామక పత్రం అందజేత ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతనంగా నియామకమైన వైద్యాధికారులకు సూచించారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియామకం అయిన వైద్యాధికారులు డాక్టర్ ఎస్ సాయి కృష్ణ,డాక్టర్ యన్ అమూల్య, డాక్టర్ బి ప్రణీత్ నాయక్,డాక్టర్ ప్రతిమలకు నియామక పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కె, నరసింహ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఉమామహేశ్వర ఆలయాన్ని

## దర్శించిన బీజేపీ ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శ్రీశైలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు కట్ట సుధాకర్ రెడ్డి మంగళవారం శ్రీ ఉమా మహేశ్వర దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ మాధవరెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. తరువాత కట్ట సుధాకర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ ఉమా మహేశ్వర స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు పి.మంగ్య నాయక్, మండికారి బాలాజీ, మొక్తాల రేనయ్య, గంగిశెట్టి నాగరాజు, రామకృష్ణ రెడ్డి, వరికుప్పల ఆంజనేయులు,బల్మూర్ జానకి, నీలాభాయి, సైదులు యాదవ్, శ్రీను నాయక్, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.వివిధ మండల అధ్యక్షులు కాట్రావత్ జ్యోతి, గ%శీ%డు శ్రీనివాస్, గున్న ఆనంద్ కుమార్ రెడ్డి, నీల రవి, నవీన్, మహేష్ యాదవ్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని కట్ట సుధాకర్ రెడ్డి గారిని సన్మానించారు. శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధిగాంచిన ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధికి తాము పూర్తి సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

# కళాశాలలో త్రాగునీటివసతిఏర్పాటు

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సందర్శించిన గద్వాల రవీంద్ర ఉన్నత పాఠశాల 1988-89 టెన్త్ క్లాస్ బ్యాచ్ వారి యొక్క మిత్రుడు కీర్తిశేషులు వీర శేఖర్ గారి జ్ఞాపకా ర్థంగా ప్రభుత్వ జూనియర్ కళా శాల గట్టు విద్యార్థులకు పదివేల రూపాయల ఖర్చుతో తాగునీటి వసతిని కల్పించినందుకు కళాశాల అధ్యాపకులు వారిని సన్మానించి వారి యొక్క సేవలందించినందుకు కళాశాల తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియ జేయడమై నది అదేవిధంగా వారు విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బషీర్ అహ్మద్,వెంకట్ రాములు, రంగా రెడ్డి, నూర్ సలాం ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్ %డ% నాన్ టీచింగ్ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.





# వరి, మొక్కజొన్న కొనుగోలు

## కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు వరికి రూ.2389, మొక్కజొన్న కు రూ.2400 మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, డైరెక్టర్లు అత్తెన శివయ్య, తిరుపతి, మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, మరియు కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం23అక్టోబర్2025

# సమాజానికి చెడు చేసేవారిని కఠినంగా శిక్షించాలి



చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్ ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం ముదిరాజుల కుల దేవత పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ వారి పేర్లు ఉన్న బండను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టడం జరిగిందని పెద్దమ్మ తల్లి దేవాలయ ఛైర్మన్ జిన్నమొని రామకృష్ణ ,మత్స్య సహకారం సంఘం అధ్యక్షులు గట్టు రామచంద్రం తెలిపారు. ఇలా చేయడం చాలా దారుణమని, ఎంతటి వారైనా కాని ఇటువంటి సంఘటనలకు పాటుపడే వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. పేర్ల బండను పగులగొట్టి గుడి ప్రాంగణంలో ఇబ్బంది, నష్టపరిచాలని చూసేవారిని పట్టుకొని వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఇటువంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని వెంటనే పట్టుకొని శిక్షించి గ్రామాన్ని ,దేవాలయాలను కాపాడాలని కోరారు. ఇటువంటి సంఘ వ్యతిరేకుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.


# టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల నూతన కార్యవర్గం ఎన్నిక.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల మహా సభ ఈ రోజు మర్రిగూడ మండల కేంద్రం లో ఎం జె ఆర్ బి ఈ డి కాలేజీలో టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల శాఖ ఉపాధ్యక్షులు ఎస్ .వెంకట కుమార్ గారు ఆహ్వానితులను సభా వేదిక పైకి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు గారి అధ్యక్షతన మండల మహా సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య గారు కార్యదర్శి నివేదిక ను నివేదించడం జరిగింది. సంతాపం తీర్మానం, ఆర్థిక నివేదిక ను కోశాధికారి బండారు గోవర్ధన్ గారు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గేర నరసింహ గారు మాట్లాడుతూ టి ఎస్ యు టి ఎఫ్ సంఘం భాధ్యత లు హక్కులు రెండు నేత్రాలు గా పనిచేస్తున్నదని అన్నారు. ఉపాధ్యాయులు పోరాట తత్వంను పెంచుకొని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కు తమ వంతు కృషి చేయాలని అన్నారు. కుటుంబ సంక్షేమనిధి కార్యక్రమం భారత దేశం చరిత్ర లో ఒక మహత్తర కార్యక్రమం అని పేర్కొన్నారు. మర్రిగూడ మండల ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ 23 ఆగస్టు 2010 సంవత్సరం కు ముందు నియామకంఅయిన ఉపాధ్యాయులకు టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలి అని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు అందించాలని కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ వర్తింపజేయాలని సమ్మె కాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. జిల్లా సాంస్కృతిక కార్యదర్శి గిరి యాదయ్య గారు ఉద్యమ గీతాలను ఆలపించి సభ కు హాజరు అయిన ఉపాధ్యాయులను ఉత్తేజపరిచారు . %శ్రీ%ప్రధాన కార్యదర్శి నివేదికపై చర్చల అనంతరం వివిధ తీర్మానాలను ఆమోదింపజేశారు. తదుపరి ఎన్నికల పరిశీలకులు జిల్లా కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గేర నరసింహ గారు ఎన్నికల కమిటీ అధికారి జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి గారి సమక్షంలో నూతన మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల శాఖ అధ్యక్షులుగా నాగవరం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గా పున్న కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గా సపావట్ వెంకట్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు గా శ్రీమతి టి. రత్నకుమారి, కోశాధికారి గా బండారు గోవర్ధన్ ఏక గ్రీవం గాఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు గేర నరసింహ గారు నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. తదనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శ్రీమతి డి.మంజుల,టి. రత్నకుమారి, పి.స్వప్న, గారిని మండల శాఖ ఆధ్వర్యంలో టి ఎస్ యుటిఎఫ్ మెమెంటో జ్ఞాపికల తో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ మండల సర్వ సభ్య సమావేశం కు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. వెంకటేశం,మండల ముఖ్య కార్యకర్తలు జి.వాసుదేవరావు, కె.పరంగి, ఇ.హనుమంతు,రజియుద్దీన్, ఈ.సరిత, , జె. విజయ,డి.భవ్య శ్రీ,,బి. శ్రీనివాస్, ఆర్.రమేశ్ బాబు, ఎన్. వెంకటయ్య,ఆర్. సికిందర్, వై. జీవనసాగర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి

## అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి



-2 లక్షలు రూపాయలు విరాళం అందించిన దాత : బండ్ల శ్రీదేవి బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22( ప్రజా గొంతుక): శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి 2 లక్షల రూపా యల విరాళం అందజేశారు రమ్య ఇండస్ట్రీ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల శ్రీదేవి రాజశేఖర్ రెడ్డి దంపతులు. జోగులాంబ గద్వాల జిల్లా, కేటి దొడ్డి మండలం, శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి 2,00,000/- లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు రమ్య ఇండస్ట్రీ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల శ్రీదేవి బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు విరాళం ఇవ్వడం జరిగినది. అందులో భాగంగానే బుధవారం రోజు శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలు మంగమ్మ కొత్త గుడికి శంకుస్థాపన చేయడం జరి గింది. అందులో భాగంగా శ్రీ పా గుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సం దర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకోవడం జరిగింది.

# పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పోలీసు శాఖలో తమ ప్రాణాలను అర్పించి దేశానికి సేవలందించిన అమరవీరుల స్మరణార్థంగా అక్టోబర్ 21 నుండి 30 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవం (పోలీస్ కామెమొరేషన్ వీక్ / ఫ్లాగ్ డే) నిర్వహించబడుతుంది. ఈ వారోత్సవం సందర్భంగా పోలీసు శాఖ సేవలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా బుధవారం ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,, "పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ప్రజలు న్యాయం కోసం పోలీసులపై విశ్వాసం ఉంచాలి. పోలీస్ శాఖ కేవలం నేరాల నివారణకే కాదు, ప్రజల భద్రత, సౌకర్యం కోసం కూడా కృషి చేస్తుంది" అని పేర్కొన్నారు. అతను విద్యార్థులకు పోలీస్ చట్టాల ప్రాముఖ్యత, డయల్ 100, షీ టీమ్స్ సేవల ఉపయోగం, కమ్యూనికేషన్ సిస్టం, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. అలాగే పోలీస్ శాఖలో ఉన్న సాంకేతిక పరికరాల ప్రదర్శించి వాటి వినియోగం వివరించారు. పోలీస్ కంట్రోల్ రూమ్, డయల్ 100 వ్యవస్థ, వైర్‌లెస్ కమ్యూనికేషన్ విధానం వంటి అంశాలను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీసు శాఖ సేవల పట్ల ఆసక్తి కనబరిచారు. పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం పెంపొందించుకోవాలని ఎస్సై రమేష్ సూచించారు. భవిష్యత్తులో ప్రజలు, ముఖ్యంగా యువత, చట్టాల పట్ల అవగాహన కలిగి సమాజంలో శాంతి, భద్రతకు సహకరించాలి అని ఆయన అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, వారి ఆత్మలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమ్మపల్లి ఆలయ ప్రహరీ పనులు వేగవంతం

# చేయాలి జెడ్పీటీసీ నీరటి తన్వి రాజు



శంషాబాద్, ప్రజా గొంతుక: శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (అమ్మపల్లి ఆలయం)లో జరుగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను బుధవారం మాజీ జెడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్ పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణ దాత నీరటి రాజు ముదిరాజ్ ఆర్కిటెక్చర్ రూపకల్పనపై పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు జెడ్పీటీసీ తన్వి రాజు ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సందరవెల్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈగలపెంట పీఎస్‌లో డీఎస్పీ తనిఖీ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- వార్షిక తనిఖీ కార్యక్రమం భాగంగా బుధవారం అచ్చంపేట డీఎస్పీ పి.శ్రీనివాస్ ఈగలపెంట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ సీఐ బి.శంకర్ నాయక్, ఈగలపెంట ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ గారు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సిబ్బందికి తగిన సూచనలు చేశారు.




# రక్తదాన శిబిరా కార్యక్రమంలో పాల్గొన్న.. ప్రేమ్ కుమార్ గౌడ్

అమరవీరుల దినోత్సవం సందర్భంగా కమిషనర్ అవినాష్ మహంతి రక్తదాన శిబిరం ఏర్పాటు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:) రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల కేంద్రానికి చెందిన.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనర్ కార్యాలయం వద్ద అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఏర్పాటు చేసిన రక్త శిబిరా నికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ కేశంపేట్ పోలీస్ స్టేషన్ తరఫున కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు ప్రేమ్ కుమార్ గౌడ్ తో పాటు దశరథ శ్రీశైలం ఆసిఫ్ కర్ణాకర్ రక్త దాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులను అభినందించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి



# విద్యుత్ పట్టణ బాట విద్యుత్ ప్రమాదలపై అవగాహన

జగిత్యాల జిల్లా అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పట్టణ బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక తైసిల్ చౌరస్తా వద్ద విద్యుత్ వినియోదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇనుప వైర్ల పై బట్టలు గాని ఇతరత్రా ఆరబెట్టుకోకూడదని అలా చేయడంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకాను ప్లాస్టిక్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేసుకొని బట్టలు గాని ఆరబెట్టుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు గానీ ఇతరత్రా ప్రమాదంలో జరిగిన వెంటనే విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ అధికారులు 24/7 అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ జవహర్ లాల్, నాయక్ రాంజీ, ఏఈ. సతీష్, అనూష, ప్రకాష్. ఉదయ్, శ్రీనివాస్, ప్రసాద్. మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, మాజీ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ యం.డి. సెమియోద్దీన్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.




# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 22) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని రాజుపల్లి గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ మరియు ప్రజ్వల్ సంస్థ సంయుక్తంగా 125 తెల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ సునీల్ తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ రైతులు పశువులకు తప్పనిసరిగా పాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు గుర్తు చేశారు అనంతరం గజ్వల్ సంస్థ ప్రతినిధి గౌస్ మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవు అని రైతులు ముందుగానే నివారణ టీకాలు వేయించుకొని నష్టపోకుండా జాగ్రత్త పడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, రవి ,సదానందం, నవయుగ సొసైటీ డైరెక్టర్ గడ్డం రమేష్ రైతులు వెంకట్రావు, గజ్జల బుచ్చయ్య, కంది రవి, కుసుం సాంబయ్య, చింతం బుచ్చయ్య, గజ్జల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చాకలి నరసింహులను పరామర్శించిన



-బి ఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ -రైల్వే గేట్ నందు అమరవాయి చాకలి నరసింహు లుకాలికి సర్జరీ చేయించు కుని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీచుపల్లి,మోనేష్,శేఖర్ నాయుడు,శ్రీరాములు,తిమ్మప్ప గౌడ్,రజినీబాబు,చిన్నయాదవ్,చాకలి శ్రీనివాసులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 22) : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, 2000– 2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితుడు కరీం పాషా తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా మిత్రులందరు కలసి 15 వేల ఆర్థికసాయం అందజేశార సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుల కుటుంబాల్లో ఎలాంటి అనివార్య సంఘటనలు జరిగిన తమ వంతు సహాయం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు కొమ్ముల భాస్కర్, శ్రావణ్, రమేష్ , చందర్ , దేవేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సు




జగిత్యాల జిల్లా అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు 2025 నవంబర్ 3న జగిత్యాల డిపో నుండి ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ కల్పనఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల జిల్లా ప్రయాణికులు భక్తులు ఇట్టి సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు కాణిపాకం వినాయక దర్శనం, వేలూరు బంగారు లక్ష్మీదేవి, 2025 నవంబర్ 5 న కార్తీక పౌర్ణమి రోజు అరుణాచలం గిరి ప్రదక్షణ జోగులాంబ ఆలయాల దర్శనంకై ప్రత్యేక బస్సు నడపబడుచున్నది కావున భక్తులు ఇట్టి అవకాశం ఉపయోగించుకోగలరని తెలిపారు.బస్సు టికెట్ ధర పెద్దలకు రూ. 4800, పిల్లలకు రూ. 3610 అని తెలిపారు. వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 90149 58854, 7382848338, 9640205944

# కపాస్ కిసాన్ కంపల్సరి::ఆప్ లో నమోదు చేస్తేనే పత్తి కొనుగోలు. "మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రామకృష్ణ"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:22:: మద్దూరు న్యూస్::ఈ సంవత్సరం రైతులు పండించినటువంటి పత్తిని తప్పనిసరిగా కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ ద్వారా రైతు యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి బూరెల రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంట వేసుకున్న ప్రతి ఒక్క రైతు సంబంధిత ఏఈఓ ల దగ్గరికి వెళ్లి పంట నమోదు వెబ్సైట్లో మీ యొక్క మొబైల్ నెంబర్ సరిగ్గా ఉందో లేదో చూసుకోవాలని లేనట్లయితే మీ మొబైల్ నెంబర్ సరి చేసుకోవాలని అన్నారు. అట్టి మొబైల్ నెంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సిసిఐ లో అమ్ముకోవడం వీలుపడదని, పత్తిని పండించే రైతులందరూ ఇట్టి విషయాన్ని గమనించి మీ మండల పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నెంబరు సరి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా సిసిఐ నిబంధన ప్రకారం పత్తి నాణ్యత ఉండాలని, కపాస్ కిసాన్ యాప్ లో పట్టాదారు పాస్ బుక్ అప్లోడ్ చేయాలని ఫోన్ నెంబర్ కూడా ఆధార్ కార్డుకు లింకు చేసుకుని ఓటిపి ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పత్తి రైతులు తమ సమయమును బట్టి పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకుని స్లాట్ లో నమోదు చేసిన విధంగా గడువు ప్రకారం అదే రోజున పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలియజేశారు.





# కొమరం భీమ్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్లో కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలను ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకులు జయంతి వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ నిజాం నవాబ్ కి వ్యతిరేకంగా అడవి బిడ్డల హక్కుల కోసం మిలిటెంట్ పోరాటాలు చేసి నిజాం నవాబ్ నీ ఎదిరించిన ఘనత కొమరం భీం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జల్,జంగిల్, జమీన్ హమారా హై అనే నినాదాన్ని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని అన్నారు. నిజం నవాబ్ భూమి ఆక్రమలకు దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజానీకాన్నీ చైతన్య పరిచి దళాలుగా ఏర్పాటు చేసి నిజాం పై వీరోచిత పోరాటాలు చేసి ఆదివాసీ జాతి కోసం , కోసం పోరాడారు, భవిష్యత్తులో కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ ప్రాంతాలలో స్వయం పాలన కౌన్సిల్ ఏర్పాటు చేయాలని నినాదం నినాదంతో గిరిజన గ్రామాలను చైతన్యవంతం చేసి మా ఊరిలో మా రాజ్యం అనే కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు నిర్ణయాధికారం కలిగి మరియు పాలకులుగా ఆదివాసీలే ఉండాలి అని పోరాడారు . ఆనాటి కొమరం భీమ్ పోరాట మరియు ప్రాణత్యాగ ఫలితమే ఈరోజు ఆదివాసీలు అనుభవిస్తున్న రాజ్యాంగ హక్కులు మరియు ఫలాలు అని కొనియాడారు. కొమరం భీమ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండి అయన ఆశయ సాధన కోసం కలిసి పోరాడటమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యచరణ వేదిక నాయకులు కొమరం దామోదర్ రావు, సరియం కోటేశ్వరరావు, సోందే మల్లు దొర, కంగాల రాంబాబు, ఉబ్బ వేణు తదితర ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎఏంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్ 22) :హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ చందుపట్ల రాజిరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జీవితంలో ముందుకు సాగాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేసి పాటు పాడే రీతిలో కొనసాగి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, ఎండి రంజాన్, నల్లెల్ల కుమారస్వామి, బుడిమే రాజయ్య, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, యూత్ కాంగ్రెస్ మాజీ పరకాల పట్టణ అధ్యక్షులు మచ్చ సుమన్, కాంగ్రెస్ నాయకులు చందుపట్ల రాఘవరెడ్డి, బొచ్చు రవి, గొట్టే రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్కం వసంత, కోడెపాక సాయికృష్ణ, రంగు బాబు, ఎండి రఫీ, ఒంటేరు శివ, సూదమల్ల కిషోర్, పోచంపల్లి నాగరాజు, మంద వెంకటేష్, చెరుపెల్లి అరుణ్, బోయిని అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వేముల ఆగమ్మ గౌడ్ కు గౌడ సంఘాల నాయకులు నివాళులు

ప్రజా గొంతుక ప్రతినిధి / నర్సంపేట/శాయంపేట/ (అక్టోబర్ 22) : నర్సంపేట పట్టణానికి చెందిన వేముల ఆగమ్మ గౌడ్ అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ సంఘాల నాయకులు బుధవారం ఆగమ్మ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కీ శే.ఆగమ్మ మనుమలు రాజు గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్ లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, గౌడ సంఘాల నాయకులు సొల్తీ సారయ్య గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి గిరాగాని కిరణ్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్, వేముల కృష్ణ ప్రసాద్ గౌడ్,వేముల గోపి గౌడ్,వేముల సాగర్ గౌడ్,పోశాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లాలో అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధరూర్ గ్రామంలో తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి మరియ నగదును దొంగిలించినారని అని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మరియు జగిత్యాల డిఎస్పి రఘు చంధర్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో స్పెషల్ గా మూడు టీమ్ లు ఏర్పాటు చేసి నిందితుల గురించి గాలింపు చర్యలు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో ఈరోజు నిందితులను ధరూరు గ్రామ శివారులోని జగిత్యాల బైపాస్ రోడ్డు దగ్గర నిందితులు కారులో వెళుతుండగా వారిని పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది. నిందితులను పట్టుకోవడంలో సహకరించిన జగిత్యాల పోలీస్ సిబ్బంది జగిత్యాల రూరల్ %వా×% ఎన్ సధాకర్, మెట్పల్లి %వా×% పి . కిరణ్ కుమార్, బీర్పూర్ %వా×% రాజు, %ూూా×% గారు %వీ% సత్తయ్య మరియు కానిస్టేబుల్ %వీ%.శ్రీనివాస్, %ూా%.మోహన్, %వా%. రమేష్, %చీ%. శ్రీనివాస్, %వా%.కిరణ్, %వా%.విశాల్, ప్రణయ్, ఆంజనేయులు, సత్యనారాయణ మరియు సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేష్, మహేష్, రాజశేఖర్ అను వారిని జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించినారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# విద్యార్థుల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి / హనుమకొండ (అక్టోబర్ 22) :తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్ఎంహెచ్ కాలేజీ హాస్టల్స్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు బుధవారం రోజున హనుమకొండలోని బాలసముద్రంలో ఎస్ఎంహెచ్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎంహెచ్ కాలేజీ హాస్టల్స్ కు పూర్తిగా సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చాలి చాలని మౌలిక సదుపాయాల తో అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు అలాగే పెండింగ్లో ఉన్నటువంటి హాస్టల్స్ వర్కర్స్ ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి అన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, రేణుకుట్ల పవన్ కుమార్ ,అనూష, ప్రవళిక, రాధిక, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం23అక్టోబర్2025

# వాజేడు ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి






వెంకటాపురం అక్టోబర్ (22) ప్రజా గొంతుక రిపోర్టార్ సతీష్ : ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి ఏ. సిద్ధార్థరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను పరిశీలించి, బోధనా పద్ధతులు, విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతిలో విద్యార్థులను సబ్జెక్టు వారీగా ప్రశ్నలు అడిగి, సలహాలు మరియు సూచనలు ఇచ్చారు. తదనంతరం ఎం.పీ.పి.ఎస్ నాగారం, యం.పి.యూ .పి.ఎస్ జగన్నాధపురం, కేజీబీవీ వాజేడు పాఠశాలలను కూడా సందర్శించారు. ఉపాధ్యాయులు టీచర్ డైరీలు, పాఠ్య ప్రణాళికలను విధిగా సిద్ధం చేసి అనుసరించాలని సూచించారు. ప్రైమరీ స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించి, బోధనా అభ్యసన కృత్యాల ఆధారంగా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఆయన, పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని ప్రధానోపాధ్యా యులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్. ఆర్. ఎస్. లో హాజరు నమోదు చేయాలని సూచించారు. వాజేడు మండలం 100% ఎఫ్. ఆర్. ఎస్ నమోదు సాధించి జిల్లా స్థాయిలో ముందంజలో ఉందని పేర్కొని మండల విద్యాధికారిని అభినందించారు. బడికి రాని పిల్లల జాబితా తయారు చేసి, వారిని పాఠశాలకు చేర్చి పై తరగతుల చదువులో కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయ కులు పీర్ల కృష్ణబాబు, మండల విద్యాధికారి టి. వెంకటేశ్వరరావు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆనందరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు కోవత్తుల ర్యాలీ నిర్వహించిన సిఐ సుబ్బారెడ్డి




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పోలీస్ అమరవీరుల సన్మానార్థం కోవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజా రక్షణలో అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల స్మరణార్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ర్యాలీలో ఎస్సై దీకొండ రమేష్, ఏఎస్ఐ కిషన్,పోలీస్ సిబ్బంది, ప్రజా నాయకులు, గ్రామ ప్రజలు, ఆటో డ్రైవర్లు,యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొని అమరవీరుల జ్ఞాపకార్థం నినాదాలతో గ్రామ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.

# ఘనంగా అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు






శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 22 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు, స్నేహితులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో ఆయనను సన్మానించారు. కార్యకర్తలు, అభిమానుల మధ్య అనిల్ కుమార్ యాదవ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో యూనియన్ సభ్యులకు యూనిఫామ్ లను అందజేశారు. ఈ వేడుకుల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా విచ్చేసిన మహిళలకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనుల మీద దాడులు అక్రమ కేసులు నిలుపుదల చేయాలి



ప్రజా గొంతుక అక్టోబర్ 22 అశ్వరావుపేట నియోజవర్గ ప్రతినిధిమండలంలో ని స్థానిక గిరిజన భవనం సోయం గంగులు ప్రాంగణం లోని నియోజకవర్గ స్థాయి ఆదివాసి విద్యార్థి ఉద్యోగ మహిళ జనరల్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకె రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోని అన్ని మండలాలకు సంబంధించిన జనరల్ సంఘాలు,విద్యార్థి సంఘాలు,మహిళా సంఘాలు మాజీ ప్రజాప్రతినిధులు ఉద్యోగ సంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అనేక రకాలైనటువంటి సమస్యల మీద అలాగే తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొనటానికి కార్యచరణ ప్రాక్టికల్ గా అమలు చేయడానికి రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి నిర్ణయాలను ఆమోదించారు. అనంతరం వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నటువంటి లంబాడ కమ్యూనిటీకి తక్షణమే ఏజెన్సీ హక్కులు ఇవ్వకూడదని 1/70 చట్టం,పెస,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ,తదితర చట్టాలు కూడా వర్తించకూడదని ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రకటించింది 1950 లో గుర్తించినటువంటి ఆదివాసీలకు మాత్రమే దక్కాలని కానీ 1976 లో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలుపుతాము కాబట్టి లంబాడా వారికి 1950లో చట్టం చేస్తామని ఎక్కడ కూడా లేదని కావున ఏజెన్సీ హక్కులు తక్షణమే వారికి దక్కకుండా షెడ్యూల్ ప్రాంత వాసులకు మాత్రమే దక్కే విధంగా చేయాలని ఆ రకమైనటువంటి ఉద్యమ కార్యచరణ త్వరలో గ్రామస్థాయిలో చేయడానికి పూనుకున్నామని దీనిమీద ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వెంటనే సుప్రీంకోర్టుకి నోటీసులకు సమాధానం ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదివాసీల మీద దాడులు జరుగుతున్నాయని వాటిని వెంటనే నిలుపుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉందని కానీ ఈ ప్రాంతంలో రాజకీయ ప్రభావంతో రకరకాల పేరుతో అధికార పార్టీ అని ప్రభుత్వాధికారులు ఎవరు ఒక బడా బాబులు చెప్పిన మాటలు వింటూ చట్టప్రకారంగా ప్రభుత్వ అధికారులు పనిచేయడం లేదని,రాజ్యాంగ మీద ప్రమాణం చేసి వచ్చి ఎవరైనా రాజకీయ నాయకులు చెబితే పనిచేసే పరిస్థితి నెలకొని ఉన్నదని ఇది తగదని ప్రభుత్వాధికారులు కచ్చితంగా ఎలాంటి ఒత్తిడిలకు తావు లేకుండా చట్ట ప్రకారంగా పేద వారు ఆదివాసీల కోసం పనిచేయాలని వారు కోరారు. ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో భూముల విషయంలో గిరిజనులకు గిరిజనేతరులకు సంబంధించినటువంటి భూముల విషయాలలో పోలీసులు ఒక వర్గం వారికి మాత్రమే సహకరిస్తూ ఎటువంటి చట్టం ప్రొవిజన్ లేకున్నా అమాయక ఆదివాసీల మీద తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని,ఎవరో నాయకులు చెబితే మాటలు విని వారి ప్రకారంగా నడవడం సబబు కాదని ఆదివాసి సమాజం అంతా గమనిస్తుందని,తదుపరి ప్రత్యక్ష ఉద్యమంలో ఖచ్చితంగా చట్ట విరుద్ధంగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని ఏ ఒక్క రాజకీయ నాయకుడిని కానీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని,అలాగే అనేక కోర్టులు ఉత్తర్వులు ఇచ్చిన వాటిని అమలు చేసే ఉద్దేశంలో ప్రభుత్వ యంత్రాంగం లేకపోవడం అనేది దురదృష్టకరమని గౌరవ కోర్టు మీద కూడా గౌరవం లేకపోతే కోర్టు ధిక్కరణల కిందే అవుతుందని వారు డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంత సమస్యల మీద సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని దీని మీద సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించినటువంటి ముఖ్య నాయకులు హాజరై తదుపరి ప్రత్యక్ష కార్యచరణకు తేదీలు ప్రకటిస్తామని వారు ఐదు మండలాలకు సంబంధించినటువంటి సమస్యలు ఒక నివేదిక రూపంలో తయారుచేసి గ్రామస్థాయిలో మండల స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తామని వారు అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంత భూములు ఆక్రమణ ఉద్యోగ రిజర్వేషన్లు పెదవాగు ప్రాజెక్టు కు సంబంధించినటువంటి విషయం నాన్ ఏజెన్సీ అని కేసులు పెట్టిన విషయం షెడ్యూల్ ప్రాంత చట్టాల అమలు విషయం తదితరకు సంబంధించినటువంటి అనేక విషయాలు మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కురసం రామారావు,మహిళ నాయకులు రాలు సరోజిని వెంకటరమణ ఆదివాసి ఆదిమ తెగల సంఘం నాయకులు సోయం కన్న రాజు

ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం నాయకులు తాళ్ల దుర్గయ్య,ఆదివాసి అంగన్వాడి యూనియన్ సంఘం నుండి వగ్గల సరోజిని,వెంకటరమణ,లక్ష్మీ,తుడుం దెబ్బ సంఘం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు దార బోయిన రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీనివాస్,ఆదివాసి సేన వగ్గల వెంకటేష్,సొందెం సుమన్ బాబు,కురుసం బాబూరావు,శెట్టిపల్లి శ్రీను,సోడే శ్రీను,కొడిమే కన్నారావు,తోలెం శ్రీను,ఆదివాసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సంఘం కోర్స లక్ష్మీ,సునీత,ఆదివాసి మహిళ సేన నుండి బేతి నాగలక్ష్మి,కోర్స సునీత,వీరమ్మ,,ఆదివాసి ఆయా యూనియన్ నుండి శ్రీదేవి,లక్ష్మి,ఆదివాసి నిరుద్యోగ సంఘం నుండి సోయం మోహన్ భాస్కర్,తెలంగాణ ఆదివాసి ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసం వెంకటేశ్వర్లు,కారం బొజ్జి,అలాగే జాక్ నాయకులు నరసింహారావు పోడియం ప్రసాద్,చిరుమప్ప కొండ్రు రాములు రామకృష్ణ కారం శివ అలాగే కొండ రెడ్ల సేవా సంఘం ఏ టి ఏ,ఏ టీ ఫ్ ఇంకా 18 సంఘాల నాయకులు జేఏసీలో పాల్గొని తీర్మానాలు చేశారు.

# ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడులేడు



ప్రాణాలు పోయే దాకా పట్టించుకోరా ఇసుక మట్టి దందాలపై పెట్టిన శ్రద్ధ రోడ్లపై పెట్టాలి మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు ప్రజా గొంతుక అక్టోబర్ 22 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రదినిది అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు. అర్లపెంట నుండి గంగారాం వరకు అడవి మార్గంలో అడుగడుగున రోడ్డు గుంతలతో దర్శనం ఇవ్వడంతో సూచి గంగారం వద్ద కారు దిగి పరిశీలించి స్థానికంగా ఉన్న వారితో మాట్లాడగా రాత్రి ఈ గుంతల కారణంగా ప్రమాదం జరిగిందని ఎవరికి చెప్పిన పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు ఇచ్చిన గుంతలతో సెల్ఫీ పిలుపు మేరకు అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు. గుంతలతో సెల్ఫీ దిగి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇసుక మట్టి దందాలపై పెట్టిన శ్రద్ధ రోడ్లపై పెట్టాలని. 22 నెలలు అవుతున్నా తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని. ప్రమాదాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రాణాలు పోయేదాకా చూస్తూ ఉంటారా అని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22 నెలల్లో కాంగ్రెస్ చేసింది ఏమి లేదని. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను సైతం గాలికి వదిలేశారని. వెంటనే అర్లపెంట అడవి నుంచి ములకలపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని లేకపోతే రోడ్డు పై ధర్నాకు సిద్ధం అవుతామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు.



# వాలీబాల్ టోర్నమెంట్లో గొల్లపెల్లి జట్టు ఫైనల్ కు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆడుతున్నటువంటి విలేజ్ టు విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలో గొల్లపెల్లి మండల జట్టు ఫైనల్ కు చేరుకోవడం జరిగింది గొల్లపల్లి ఈ సందర్భంగా క్రీడాకారులందరికి మండల ప్రజల ప్రత్యేక కృతజ్ఞతలు




# మార్కెట్ అభివృద్ధికి కృషి..

# కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మార్కెట్ అభివృద్ధి పనులను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించినట్లు అన్నారు. మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా పునర్నిర్మించే దిశగా గొప్ప సంకల్పంతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ.భాస్కర్, మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, %వూాఎణజ% ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యాడ, లక్ష్మణ్ యాదవ్, రషీద్, మహమ్మద్ అజీమ్, సురేష్ రాథోడ్, రాజు, మొయిన్, దాదు, దత్త రెడ్డి, షరీఫ్, లాల, చందు మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి మాధవ హిల్స్ లో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 22 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాధవ హిల్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని, ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్ల పై ప్రవహిస్తుంది అని, డ్రైనేజి సమస్య తీవ్రమైందని, ఔట్ లెట్ సమస్య ను పరిష్కరించి డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.